# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మార్చి 17, ప్రభాతవార్త




## అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం !..

.. ..పొట్టి శ్రీరాములు జయంతి

సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి

విశ్వేశ్వర నాయుడు..



# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**..పరీక్షలు ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు.**

**.. జిల్లాలో 27,800 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.**

**..అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయి ,జిల్లా విద్యాశాఖ కట్టుదిట్టమైన భద్రతతో, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహిణ చేయనున్నారు జిల్లా వ్యాప్తంగా 161 పరీక్షా కేంద్రాలలో 14,330 మంది బాలురు, 13,470 మంది బాలికలు మొత్తం 27,800 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు . పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ భద్రత చేశారు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలు ఎటువంటి మాస్కాపింగ్ క్వశ్చన్ పేపర్ లీకేజ్ వంటివి జరగడానికి అవకాశం లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆర్డనలు జారీ చేశారు, పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ , ఇతర ఉన్నత అధికారులతో సహా ఇతర ఏ సిబ్బంది అయినా ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు వెంట తీసుకువెళ్లడానికి అనుమతి నిరాకరణ. . పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు అర్ధగంట ముందుగానే తమ కేటాయించిన సెంటర్ కు చేరుకోవాలి విద్యార్థులకు ఎటువంటి అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, మరుగుదొడ్లు, లైట్ లు, ఫాన్స్, ఉండేలా చర్యలు పరీక్షలకు అవసరమైన సిబ్బందిని సెంటర్ల భార్య పట్టిక ఏర్పాటు చేశారు విద్యార్థుల కు అంతరాయం కలుగకుండా ఆర్టీసీ బస్సు సర్వీసు లను ఏర్పాటు వైద్య ఆరోగ్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు 0866297454. పరీక్షల సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తో పాటు ఆయా ప్రాంతాల ఆర్డీవోలు, తహసీల్దార్ లు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయనున్నారు




అన్నమయ్య జిల్లాలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండాకాలం మొదలైంది. ఎండలు మండుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తుంది. ఈ జిల్లాలో గతంలో 45 డిగ్రీలు పైగా ఉష్ణోగ్రతలు నమోదైన చరిత్ర ఉంది. ఈ ఏడాది సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు అందుతున్న సమాచారం. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ మూల చూసినా జ్యూస్ దుకాణాలు జిల్లా వ్యాపితంగా వెలుస్తున్నాయి. అయితే ఈ జ్యూస్ దుకాణాల్లో ధరలు అధికంగా ఉండడంతో సామాన్యులకు అందుబాటులో లేవనే చెప్పాలి. దీంతో సంచార జ్యూస్, సోడా, మజ్జిగ, నన్నారి వైపు సామాన్యులు అధికంగా మొగ్గు చూపుతున్నారు. అక్కడక్కడ జిల్లాలో వడగాల్పులు కూడా మొదలయ్యాయి. ఉక్కపోత ఇక షరామామూలే. మొత్తానికి సూర్యుడు వేసవి వడగాల్పులు, ఉష్ణోగ్రతలతో జనాలను బెంబేలెత్తిస్తున్నారు. ఉదయం 9 గంటల నుండే వేడిమి ఉంటుంది. దీంతో చాలామంది ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టోపీలు, గొడుగులు ధరించడం అధికమైంది. తప్పనిసరి పరిస్థితుల్లోనే పిల్లలు, వృద్ధులు బయటకు రావాలి తప్పితే లేకుంటే రావద్దని వైద్యులు చెపుతున్నారు. ఉష్ణోగ్రత పెరిగినందున తప్పనిసరిగా ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలన్న వైద్యులు సూచనలకు అనుగుణంగా మంచినీరు. మజ్జిగ, పండ్ల జ్యూస్‌లు తదితర వాటి అమ్మకాలు కూడా అధికమయ్యాయి. పిల్లలు, వృద్ధులు సన్‌స్ట్రోక్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు అవగాహన చర్యలు అవసరమన్న విజ్ఞప్తులు అటు ప్రభుత్వానికి, ఇటు వైద్య ఆరోగ్యశాఖకు ఎక్కువవుతున్నాయి. ఇక ఉక్కపోత అధికమవుతుండడంతో ఎయిర్ కూలర్ ్స, ఏసిలు, ఫ్యాన్స్ కొనుగోళ్లు అధికమయ్యాయి.

**- ఉదయం 9 గంటల నుండే ఉష్ణోగ్రత తీవ్రత వారం రోజులుగా ఉష్ణోగ్రత తీవ్రత పెరుగుతూపోతుంది.. ఈ నెలాఖరుకు తీవ్రత మరింత ఎక్కువ కానుంది.. సరైన షెల్టర్ లేని పాఠశాలల్లో విద్యాశాఖ సత్వర చర్యలకు శ్రీకారం చుట్టకుంటే చిన్నారులు ఇబ్బందులు పడక తప్పనిసరి పరిస్థితి.. ఇంకా ఒంటిపూట బడులు మొదలుకాలేదు.. 10వ తరగతి పరీక్షలున్న హైస్కూల్స్‌లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తున్నారు.. గత ఏడాది భారీ వర్షాలు పడ్డా ఎండ వేడిమి అధికంగానే ఈ ఏడాది ఉండే పరిస్థితి సూచిస్తుంది. ఉష్ణోగ్రతలు మరింత పెరిగేలోపు వైద్య ఆరోగ్యశాఖ ప్రజలను ఆరోగ్యరీత్యా అప్రమత్తం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది..**

**(అన్నమయ్య ప్రతినిధి -**

మార్చి మూడవ వారానికే ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన వివిధ వర్గాల ప్రజల్లో కనిపిస్తోంది. మార్చి నెలలోనే సూర్యుడు నిప్పులు కురిపిస్తుండడంతో మే నెలలో నిప్పుల గుండంగా మారిపోతుండదన్న భయాందోళనలు వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సాధారణం కంటే ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వాతావరణ కేంద్రంతో పాటు విపత్తుల నిర్వహణ సంస్థలు పేరొ ్కంటున ఒదున పాఠశాలల స్థాయి లో ఒంటిపూట బడులు త్వరితగతిన ప్రారంభించడంతో పాటు ఆయా పాఠశాలల్లో ఉష్ణోగ్రతల నుండి విద్యార్థుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు విద్యాశాఖ పర్యవేక్షించాల్సి ఉంది. అలాగే పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి వివిధ వర్గాల ప్రజలను ఆరోగ్యరీత్యా ఆదుకునేందుకు వీలుగా అవగాహన చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంచడం అవసరం. ఇప్పటికే పలు వ్యాపార సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి.

మొత్తానికి తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. మధ్యాహ్నం సమయ ంలో ఉష్ణోగ్రత తీవ్రత కారణంగా పాదాల పైన కూడా సెగలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి సాయంత్రానికి కొంతవరకు ఉష్ణోగ్రత తీవ్రత ఉపశమనం కలిగిస్తుంది. మొత్తానికి బయట తిరిగితే మాడు మండిపోతూ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి.

## రాజకీయ అధిపత్యం కోసమే

# పెద్దిరెడ్డి హత్యా రాజకీయాలు

## టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త

పుంగనూరు నియోజకవర్గంలో రాజకీయ ఆధిపత్యం కోసమే మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం హత్యా రాజకీయాలకు పాల్పడుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆరోపించారు.రాజకీయ లబ్ధి కోసమే హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెదేపా సీనియర్ కార్యకర్త రామకృష్ణ నాయుడు హత్య ఘటనపై తెదేపా రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసమే పెద్దిరెడ్డి కుటుంబం హత్య రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.గతంలో మద్యం పాలసీ ని ప్రశ్నించిన దళిత యువకుడిని హత్య చేసిన పాపం పెద్దిరెడ్డి కుటుంబానికే ఉందన్నారు. చిత్తూరు జిల్లాలో పాడి రైతుల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించారని మండిపడ్డారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్తలు పుంగనూరు మీదుగా సైకిల్ యాత్ర చేస్తుంటే వారి పట్ల పాశవికంగా వ్యవహరించడం దుర్మార్గమని, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలంతా ప్రత్యక్షంగా చూశారని గుర్తు చేశారు.పుంగనూరులో గత ఎన్నికల సమయంలో పెద్దిరెడ్డి ఆగడాలను అడ్డుకున్నందుకే రామకృష్ణ నాయుడును హతమార్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరించడంతోనే హత్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు కాస్త ఆలస్యం అవుతున్నాయని అన్నారు.రామకృష్ణ నాయుడును చంపిన హంతకులు, వారి వెనుక ఉన్న వైసీపీ నేతలు ఎవరినీ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు.పోలీసులు ఇంకా వైసీపీ మాయలోనే ఉన్నారని విమర్శించారు. విధులలో అలసత్వం వహించి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించే పోలీసుల వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. హత్యకు గురైన రామకృష్ణ నాయుడు కుటుంబాన్ని పార్టీ అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దిరెడ్డి కుటుంబం ఇకనైనా హత్య రాజకీయాలు మానుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో హత్య రాజకీయాలు ఎల్లకాలం కొనసాగవని పెద్దిరెడ్డి కుటుంబం గుర్తించుకోవాలన్నారు. దళిత పేద వర్గాలపై పెద్దిరెడ్డి కుటుంబం దాడులు హత్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైకాపా ఆగడాలను ప్రజలు గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.అధికారం పోయినా పెద్దిరెడ్డి కుటుంబానికి అహంకారం తగ్గలేదని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యకర్తలను భయ పెట్టాలని చూస్తే ఉపేక్షించే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. రామకృష్ణ నాయుడు కుటుంబాన్ని పరామర్శించి ఆదుకునేందుకు పార్టీ పెద్దలు భరోసా ఇచ్చారని తెలిపారు. వైకాపా ఆగడాలకు వంతపాడే పోలీసులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, వీరబల్లి మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు, టీడీపీ నాయకులు నంద కుమార్, నేతి రామ్మోహన్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్ మోహన్ రాజు

# గంగమ్మ... చల్లంగాచూడమ్మా...!

## ఘనంగా కనమలో గంగమ్మ జాతర





మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం బసినికొండ పంచాయితీ పుంగనూరు రోడ్డులో వెలసిన కనమలో గంగమ్మ జాతర శనివారం రాత్రి తిరుణాల అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం జరిగే రాత్రి తరునాల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొని అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఈఓ రమణ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అమ్మవారి భక్తుల సహకారంతో రాత్రి తిరుణాల వైభవంగా నిర్వహించారు. రాత్రి తిరుణాలకు కేరళ డ్రమ్స్, చాందినీ బండ్లు ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచాయి. స్థానిక మహిళలు దీలు, బోనాలు సమర్పించారు. సీతక్కయుగంధర్ ఆధ్వర్యంలో అమ్మచెరువుమిట్టకు చెందిన డ్యాన్స్ రెడ్డప్ప కళాబృందంచే ఆర్కెస్ట్రా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బిజెపి నేత గుత్తా హరిక్రిష్ణ పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కత్తి లక్ష్మన్న, మండి వెంకటరమణ, గంగాధర్, లోకేష్, పెద్దసంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.


**క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్టు నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం** 4లో


# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయండి

## విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మార్చి 16 ప్రభాతవార్త

చిన్నారులు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. 17న సోమవారం(నేటి) నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా అన్నమయ్య జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిని కల్పిస్తూ మంగళవారం కలెక్టరు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థినీ విద్యార్థులారా! నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. పరీక్షలు బాగా రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ "మీ అందరికీ నా ఆశీస్సులు" విద్యార్థులారా ! మీరు అందరూ ప్రశాంత వాతావరణంలో ఉండాలి. ఎటువంటి సమయంలోనూ ఒత్తిడికి లోను కావద్దు. ఒత్తిడికి గురి కావడం వల్ల బాగా తెలిసిన జవాబు సైతం మరిచి పోయే అవకాశం ఉంటుంది. ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా, స్థైర్యంగా పరీక్షలు రాయండి. ఇప్పటి వరకు పరీక్షలకు సిద్ధమైన విజ్ఞానాన్ని ధారణ చేయడం వల్ల పరీక్షలను చక్కగా రాయగలరు. పరీక్షా విధానం తెలిసిందేనని, పలుమార్లు ఆ విధానంలో ముందస్తు పరీక్షలు రాశారని... కావున ఒత్తిడికి లోను కానవసరం లేదు. పరీక్ష రాసే గదిని ముందుగానే ఒకసారి పరిశీలించడం మంచిది. పరీక్షలకు అట్ట, హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్ మీతోపాటు తీసుకు వెళ్లాలి. "మీపై మీకు నమ్మకం, విశ్వాసం ఉంచుకోవాలి". జిల్లాలో 121 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతతో పాసై అన్నమయ్య జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి. కృషి పట్టుదల ఉంటే అసాధ్యం అనేది ఉండదు. ధృడ సంకల్పంతో పరీక్షలకు హాజరు కావాలి. కలలు కనాలి.. వాటిని నిజం చేసుకోవాలనే డా.ఏపీజే అబ్దుల్ కలామ్ స్ఫూర్తిదాయక మాటలతో పరీక్షలకు సిద్ధపడండి. కలలను నిజం చేసుకోవాలి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్ఫూర్తి నింపాలి. మానసిక ధైర్యాన్ని నింపాలి. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరు కావడానికి అనుగుణంగా ఆర్.టి.సీ బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాల వద్ద తాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వేసవి దృష్ట్యా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమగు మందులు ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది

# నిరంతరం అప్రమత్తం

**▸▸ ఏప్రిల్ 5 నుండి 15 వరకు జరగనున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు**

**▸▸ ఆలయ పరిసరాలు పరిశీలించి చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై కడప డి.ఎస్పీ వెంకటేశ్వర్లు కు పలు సూచనలు**

ఒంటిమిట్టమార్చి 16 ప్రభాతవార్త

ఏప్రిల్ 5 నుండి 15 వరకు జరగనున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారుఒంటిమిట్ట లో ఏప్రిల్ 5 నుండి 15 వరకు జరగను న్నశ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆదివారం ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి డి.ఎస్.పి లు, సి.ఐ లకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. కడప ఒంటిమిట్ట మార్గంలోని ఉప్పర పల్లె వద్ద ఏర్పాటు చేయనున్న పార్కింగ్ ప్రదేశం, కళ్యాణ వేదిక, సాలాబాద్ వద్ద ఉన్న పార్కింగ్ ప్రదేశం, టి.టి.డి గెస్ట్ హౌస్, వి.వి.ఐ.పి గెస్ట్ హౌస్, ఆలయ పరిసరాలు పరిశీలించి చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై కడప డి.ఎస్పీ వెంకటేశ్వర్లు కు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అవాంతరాలు కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. కళ్యాణ వేదిక సమీపంలోని పార్కింగ్ స్థలం వద్ద వాహనాలు క్రమ పద్ధతిలో నిలిపి ఉంచేలా పర్యవేక్షించాలన్నారు. బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సి.ఐ బాబు, ఎస్.ఐ శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.



## హతమార్చేందుకు యత్నిస్తున్నారు.. రక్షణ కల్పించండి

సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త: హతమార్చేందుకు యత్నిస్తున్నారు.. రక్షణ కల్పించండని మండలంలోని కడపాయపల్లి గ్రామానికి చెందిన బత్తల శివకుమార్ కడప డీఎస్పీని, కడప ఆర్డీఓలకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రమైన సిద్దవటంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ బత్తల శివకుమార్ అనే తనకు బొంత రమాదేవిలకు 2002లో అసైన్మెంట్ కమిటీ ద్వారా సర్వే నెంబర్ 164 లింగంపల్లి రెవెన్యూ గ్రామ పొలంలో పట్టా పొందియున్నామన్నారు. ఆనాటి నుంచి తనకు ఆర్థిక స్తోమత సరిలేక కొండగుట్ట రాళ్లను తొలగించుటకు వీలు లేక ఉండిపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొద్దిపాటి ఆర్థిక స్తోమత కలిగి సాగు చేసుకొనుటకు ప్రయత్నించామన్నారు. అయితే ఈనెల 14వ తేదీ జేసీబీతో పని చేయనుండగా రెవెన్యూ వారు వచ్చి రికార్డులను పరిశీలించి వెళ్లారన్నారు. అయితే ఒక వ్యక్తి నన్ను ఫోన్ ద్వారా అడగకుండా భూమి సాగు చేయడం ఎంత ధైర్యం నీకు నువ్వు దళిత నాయకుడివి అనుకుంటున్నావేమో నా కథ నీకు తెలియదని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. నువ్వు ఎలా సాగు చేస్తావో చూడు అని ఒక గంట తరువాత కొంత మందిని నా వద్దకు పంపి నాపై దౌర్జన్యం జరిపించి నా పని నిలుపుదల చేశారన్నారు. కొంత మంది పెద్ద మనుషులు జోక్యం చేసుకొని దళితులతో మాట్లాడడం జరిగిందన్నారు. వారు తమకేమీ సంబంధం లేదని ఆ వ్యక్తి ఏమి చెబితే అది చేశామని చెప్పడం జరిగిందన్నారు. ఇంకా ఆయన ఏమి చెప్పినా మేము చేస్తాం కాబట్టి మీరు ఎట్టి పరిస్థితుల్లో భూమిలోకి దిగడానికి వీలు లేదని తమపై ఒక వ్యక్తి దాడి చేయుటకు కొంత మంది ఆయన మనుషులైన ఈరిసెట్టి సురేష్, ఈరిసెట్టి మునిసుబ్బరాయుడు, ఈరిసెట్టి నాగరాజు, పిట్టి గోపాల్ అను వ్యక్తులను పంపి వారి చేత తమపై హత్యాత్నం చేయుటకు కుట్రలు పన్ను తున్నారన్నారు. కావునా కడప డీఎస్పీ దొరవారు నాకు న్యాయం చేయాలని తెలిపారు.

## అధైర్యపడొద్దు.. నీ కన్న కొడుకులా ఉంటా : అతికారి కృష్ణ



సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిద్దవటంలో శనివారం కామెర్ల వ్యాధితో మృతి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త బీగాల వాసు కుటుంబాన్ని ఆదివారం రాజంపేట నియోజకవర్గ పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ పరామర్శించారు. వారికి మనోధైర్యం వచ్చి రోధిస్తున్న తల్లికి అధైర్యపడొద్దు కన్న కొడుకులా మీ కుటుంబానికి ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలకంగా పాల్గొంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కామెర్ల వ్యాధితో చనిపోవడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాష్ట్ర జనసేన పార్టీ నాయకుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పి.గంగయ్య విజయ్ మహబూబ్ బాషా ఎం.గంగాధర్ మందపల్లి ప్రభు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి ఉరుసు మహోత్సవం

**సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:** సిద్దవటం పరకోటలో వెలసిన హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో ఆదివారం ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సజ్జాదే నషీన్ ముతవలీ సయ్యద్ షా మగ్దూమ్ పీర్ ఖాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ సయ్యద్ ష బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో గంధ మహోత్సవం సందర్భంగా ఫాతెహాను శనివారం చేయడం జరిగిందన్నారు. గంధ మహోత్సవం సందర్భంగా గంధాన్ని అర్పించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు రావడం జరిగిందన్నారు. ప్రతి ఏటా పవిత్ర రంజాన్ మాసంలో ఉరుసు మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం - ఎంఈవో కరీముల్లా



**కలికిరి, మార్చి 16, ప్రభాతవార్త:** కలికిరి మండలంలో ఈనెల 17 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈవో కరీముల్లా ఆదివారం తెలిపారు. పదో తరగతి పరీక్షలను కలికిరి మండలంలో 3 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలికిరి మండలం కలికిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికోన్నత పాఠశాల అదే విధంగా మహల్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కలికిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, బాలికోన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులు రాయనున్నారని తెలిపారు. మహల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఇలా ఉండగా జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు తాగునీరు, విద్యుత్తు తదితర సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా బాలికోన్నత పాఠశాల పరీక్ష కేంద్రం చీఫ్‌గా జయమ్మ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా త్యాగరాజు, బాలుర ఉన్నత పాఠశాల చీఫ్‌గా సుబ్రమణ్యం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా వెంకటరమణ, మహల్ కేంద్రం చీఫ్‌గా జి.శ్రీధర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా పి.రెడ్డిశేఖర్‌ను ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు.

## ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:** సిద్దవటం గ్రామ శివారుల్లోని మూలపల్లి క్రాస్ వద్ద వెలసిన ఇరుగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని మూలపల్లె క్రాస్ వద్ద వెలసిన ఇరుగులమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సిద్దవటం గ్రామ నివాసి గోసెపల్లె సిద్దయ్య కుటుంబీకులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. వచ్చిన భక్తులకు అమ్మవారి గాజులు,కుంకుమనిమ్మకాయలుఇవ్వడంజరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్ల కోసం రిజిష్ట్రేషన్ చేసుకోవాలి

**సిద్దవటం, మార్చి 16, ప్రభాతవార్త:** రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యక్తిగత వ్యవసాయ పనిముట్ల కోసం ఈనెల 17 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సిద్దవటం మండల వ్యవసాయ అధికారి కె.రమేష్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులు వారికి అవసరమైన ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు, సస్యరక్షణ, తదితర పరికరాలు, వ్యవసాయ యాంత్రీకరణ కింద సంబంధిత రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ఈ కర్షక్ యాప్ ద్వారా 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు తమకు సంబంధించిన పూర్తి వివరాలతో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు...

**ఖాజీపేట, మార్చి 16, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఖాజీపేట బస్టాండ్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వాసవి క్లబ్ వారు పొట్టి శ్రీరాములు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి వెంకటసుబ్బయ్య, జాయింట్ ట్రెజరర్ దరిశా లక్ష్మీకుమార్, రీజియన్ సెక్రటరీ దరిశా సురేష్, సెక్రటరీ ఆర్లగడ్డ వీరయ్య, మాజీ రీజియన్ చైర్మెన్ తాత వెంకట సుబ్రమణ్యం, సభ్యులు బాలసబ్రమణ్యం , వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్నపల్లె స్వచ్ఛతపై అధికారుల సీతకన్నెల?

**ఖాజీపేట, మార్చి 16, ప్రభాతవార్త:** ఖాజీపేట మండలంలోని సన్నపల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హై సేవా కార్యక్రమంను నిర్వహించడం లేదని ఆ గ్రామ తేదేపా యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్వచ్ఛత హై సేవ నిర్వహించాలని, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహణ పెంపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలుకొని ప్రతి ఒక్కరు కార్యక్రమ ప్రాధాన్యత వివరిస్తుంటే సన్నపల్లె గ్రామంపై అధికారులు శీతకన్ను వేశారని ఆరోపించారు. దేవుడు వరమందిస్తున్న పూజారి అడ్డుపడుతున్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు మా గ్రామంలో స్వచ్ఛత పైన దృష్టి పెట్టడమే మరిచారనీ దీనికి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వనున్నట్లు తెలిపారు. మన ప్రియతమ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళుతుంటే కొంతమంది అధికారుల అలసత్వ ఫలితంగా ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు చేరువ కాలేకున్నాయని ఆయన ఆరోపించారు.

## పొట్టి శ్రీరాములు ఆశయాలు కొనసాగిద్దాం

దువ్వూరు, మార్చి 16, ప్రభాతవార్త: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దాం అని వాసవి క్లబ్ అధ్యక్షుడు పేర్ల శేశయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావులు అన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 104వ జయంతి సంధర్భంగా ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా, రాష్ట్రాల కొరకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించార న్నారు.ఈకార్యక్రమంలోసుబ్రమణ్యం,నాగేశ్వరరావు,చంద్రశేఖర్,సత్యనారాయణ ు పాల్గొన్నారు.

## 63 మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, మార్చి 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి 63మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. కృష్ణంపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి నుండి 55 మద్యం సీసాలు, అలాగే బాల మల్లి అనే వ్యక్తి వద్ద నుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు ఎటువంటి అనుమతులు లేకుండా మద్యాన్ని విక్రయిస్తుండగా దాడులు జరిపి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు 9వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మిట్స్ విద్యార్థులు పరిశోధన రంగంలో ప్రతిభ



కురబలకోట మార్చి16 ప్రభాతవార్త

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు పరిశోధన అవార్డు ల కార్యక్రమాన్ని నిర్వహించినారు. కలశాలలోని అధ్యాపకులు మరియు విద్యార్థులు పరిశోధనలలోరాణిస్తున్నారని, ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ కృతజతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైసర్ (ఆర్ డి) డాక్టర్. తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ (ఆర్ డి) డాక్టర్. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో అధికదిగుబడి

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు

పీలేరు, మార్చి 16 ప్రభాతవార్త :



మామిడి తోటలకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆశించిన దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యానవన శాఖాధికారి రవిచంద్రబాబు అన్నారు. ఆదివారం పీలేరులోని సీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో పీలేరు, కంభంవారిపల్లె మండలాల మామిడి రైతులకు సమగ్ర ఉద్యానవన మిషన్ ఆధ్వర్యంలో మామిడిలో పూత, పిందె, సస్యరక్షణ. పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో 40 వేల హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి సాగులో ఉందని ఆయన చెప్పారు. పీలేరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి, ఏడీఏ వైవీ రమణరావు, ఉద్యానవన శాఖాధికారి సుకుమార్ రెడ్డి, ప్రకృతి వ్యసాయ నిపుణుడు భోదేషావలి, తదితరులు పాల్గొన్నారు +.

## 89 మందు బాటిళ్లు స్వాధీనం కేసు నమోద

కలకడ మార్చి 16 ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా 89 మందు బాటిల్లను కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ తెలిపారు. మండలంలోని కోన పంచాయతీ కోనకు చెందిన ఎస్.ఖాదర్ వలి వ్యక్తి తన ఇంటిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఉంచిన 89 మందు బాటిల్లను కనుగొని వాటి స్వాధీనం చేసుకుని మందు బాటిళ్లు కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులు హాజరపరిచినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బందిచే తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వ మందును వికరిస్తున్నట్లు గుర్తించిన వారు 89 బాటిళ్ల వ్యక్తిని స్థానిక పోలీస్ స్టేషన్లో హాజరు పరిచినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. పట్టుబడిన మందు బాటిళ్లలో 39 బీరు బాటిళ్లు ఏడు బ్రీజర్లు 50 వాటర్ బాటిళ్లు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

## అమరజీవికి ఘన నివాళి



చాపాడు. మార్చి 16. ప్రభాతవార్త. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసిఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మద్రాస్ ప్రెసిడెన్సీ నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు కావాలనే నినాదంతో 1952వ సంవత్సరం నందు 56 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినగొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నక్కలదిన్నె బిడిసి రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



వాల్మీకిపురం, మార్చి 16 ప్రభాతవార్త: మండలంలోని చింతపర్తి ఆర్ఎస్రోడ్డు ప్రాంతంలో శ్రీ గుంటి గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వేదపండితుల మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. అంతకు మునుపు గణపతి హోమం, శాంతి హోమాల అనంతరం అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంతకు మునుపు ఆలయంలో అమ్మవారికి గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపర్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

మదనపల్లి క్రైమ్, మార్చి 16 ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మదనపల్లి బోయకొండ రోడ్లు చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి పట్టణం ఎన్ వి ఆర్ లేఔట్ లో నివాసం ఉన్న వెంకటరమణ (55) చీకుల పేర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య సుశీల, కుమార్తె చరిత, కుమారుడు కృష్ణకాంత్ లు ఉన్నారు. ఆదివారం చౌడేపల్లి మండలం బోయకొండ సమీపంలో బంధువుల గృహ ప్రవేశం ఉండటంతో ద్విచక్ర వాహనంలో మదనపల్లి నుంచి చౌడేపల్లి కి బయలుదేరారు. మదనపల్లి చౌడేపల్లి మండలాల సరిహద్దు కృష్ణాపురం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డాడు. ముందర చక్రం కున్న వీల్ బ్రేక్ సడన్గా పట్టి వేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటరమణ మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహమును శవపరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఉపాధ్యాయుడు మరణ వార్త తెలుసుకున్న మదనపల్లి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, చీకల బయలు హెచ్ఎం, ఎస్ టి యు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్, ఉపాధ్యాయులు ఆసుపత్రి మార్చి వద్దకు చేరుకొని వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వైవియు ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ చైర్మన్ గా ఎస్వీ రమణ

రాజంపేట అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త



ఉమ్మడి కడప జిల్లా యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ చైర్మన్ గా రాజంపేటకు చెందిన ఎస్వీ రమణను ఏకగ్రీవంగా అసోసియేషన్ ఎన్నుకుంది. ఆదివారం కడప పట్టణంలోని సంధ్యా కాంప్లెక్స్ లో బార్బీ క్యూ నేషన్ రెస్టారెంట్ లో యోగివేమన యూనివర్సిటీ పరిధిలోగల ఉమ్మడి కడప జిల్లా లోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అసోసియేషన్ సభ్యులైన వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ పరిధిలోని దాదాపు 70 కాలేజీల కరస్పాండెంట్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.ఈ కార్యవర్గము మూడు సంవత్సరాల కాలానికి ఎన్నుకోవడం జరిగిందని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన రాజంపేట గీతాంజలి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకుధన్యవాదాలుతెలిపారు. డిగ్రీ కాలేజీల సమస్యలపై యూని వర్సిటీ అధికారులతోనూ, ప్రభుత్వ అధికారులతోనూ సమన్వయంతో అన్ని సమస్యలు పరిష్కరి ంచేందుకకృషిచేస్తానన్నారు నూతన అధ్యక్షుడు ఎస్వీ రమణను ఘనంగా సన్మానించారు.

## పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు..



కడప కార్పొరేషన్ మార్చి 16 ప్రభాతవార్త: ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో ఇంటి పన్ను, నీటి పన్నులు కడప నగరవాసులు సులభంగా చెల్లించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి తెలిపారు. సెలవు దినాలలో కూడా కడప మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు ఆయన తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## శక్తి ఆప్ పై మహిళలకు పోలీసులు అవగాహన



ముద్దనూరు,మార్చి 16, ప్రభాతవార్త:కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ముద్దనూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు ఆదివారం నాడు శక్తిఆప్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆప్ డౌన్లోడ్ చేసి దానివల్ల కలిగే ప్రయోజనాలు మహిళలకు వివరించారు.ప్రతి ఒక్కరూ శక్తి ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని వారు ప్రమాద సమయాలలో ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని శక్తి ఆప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు,ఏఎస్ఐ అరుణాచలం మహిళా కానిస్టేబుల్ వాణి, యశోద పాల్గొన్నారు.

## ..వైభవంగా వాయలచెట్ల గంగమ్మ విగ్రహ ప్రతిష్ట.

తంబళ్లపల్లె మార్చి 16 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి లో వెలసిన వాయిల చెట్ల గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం వైభవంగా ముగిసింది. గ్రామస్తుల సహకారంతో ఆలయ జీర్ణోద్ధరణ, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శుక్ర, శని, ఆదివారంతో పండితుల మంత్రోచ్చారణలతో జరిగింది. ఉదయం పూర్ణాహుతి, కుంభాభిషేకం, పంచ దర్శనం, అర్చన, అష్టోత్తర పూజ, నీరాజనం, మంత్రపుష్పం, గ్రామస్య వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ అనంతరం వేద స్వస్తి, నాడిసందానం, ఆవాహిత అంగహోమం, కళా హోమం, కళాకర్షణ న్యాసం, ప్రాణ ప్రతిష్ట, అష్టోత్తర ద్రవ్య విశేష హోమం నిర్వహించారు. మధ్యాహ్నం నుండి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ..పోలీస్ స్టేషన్ లో పొట్టి శ్రీరాములు జయంతి.



తంబళ్లపల్లె మార్చి 16 ప్రభాతవార్త ః ఆంధ్ర రాష్ట్ర అవతరణ పితామహుడు పొట్టి శ్రీరాములు జయంతి ఆదివారం తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ శంకర్, సురేష్ లు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శమని నేటి భావితరాలు ఆయన అడుగుజాడల్లో నడిచి ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ లోకి మజ్దూర్ యూనియన్ నుండి చేరికలు,

మైదుకూరు, మార్చి 16, ప్రభాతవార్త:

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ చేరికలో భాగంగా రీజినల్ కార్యదర్శి ఏ.ఆర్ రామ్మూర్తి, డిపో కార్యదర్శి మునెయ్య, ఎంప్లాయిస్ యూనియన్ లీగల్ అడ్వైజర్ ఆర్.శ్రీనివాసులు ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి,అడ్వకేట్, ఆకుల వెంకట శివరామ్ లు మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు సమస్యలపై ఎప్పటికీ ముందంజలో ఉంటూ కార్మికులను అక్కున చేర్చుకుంటూ వారి సమస్యలను సాధించడం పట్ల ఆకర్షితులైన మద్దూర్ యూనియన్ నాయకులు 20 మంది చేరడంపై అభినందించారు. కార్యక్రమంలో ఎం.నారాయణ,నరసింహులు, శ్రీరాములు,శ్రీనివాసులు రెడ్డి, తిరుపాలు, మాబు, ఆంజనేయులు,సుధాకర్,మూర్తి , కె.భాష,ఏ.భాష, కె.కళ్యాణి,పివి రమణ, సుధాకర్, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశాపురం గ్రామస్థుల ఆహ్వానం మేరకు పలువురి గృహాలలో

## తేనీటి విందులో పాల్గొన్న హరితమ్మ



చిన్నమండెం, మార్చి 16:.. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ ఆదివారం కేశపురం గ్రామస్తుల హాహ్వానం మేరకు పలువురి గృహాలలో తేనీటి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన విజయ్, సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున దేవళంపేట ఆనంద్,బెస్తపల్లి రాము.శివ,తదితర అభిమానుల గృహాలలో తేనీటి

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.

చిన్నమండెం మార్చి 16 ప్రభాతవార్త:



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు అవసరమైన పరీక్ష సామాగ్రిని చిన్నమండెం ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఉదయం పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ తెలిపారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్ను, పెన్సిల్ , స్కేల్, ఎరేజర్, రబ్బరులతో కూడిన కిట్ లను పాఠశాలలోని 21 మంది పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేయడానికి లులూ సూపర్ మార్కెట్ అధినేత రహంతుల్లాఆర్థికసహకారంఅందించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి దాతలు సహకారం తోడ్పడుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులు భాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరకాస్తు చేసుకోండి

చిన్నమండెం మార్చి 16 ప్రభాత వార్త:ప్రభుత్వ అదేశాల మేరకు 202526 సంవత్సరంలో చిన్నమండెం ఆదర్శపాటశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్ యం పి సి,బై పి సి,యం ఈ సి,సి ఈ సి ఉచిత విద్యాభ్యాసం కొరకు మార్చి 17 వ తేదీనుండి మే 22 వ తేదీ లోపల ధరకాస్తు చేసుకోవాలని చిన్నమండెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ వక ప్రకటనలో తెలిపారు.పదవతరగతి పాసైన వారు మాత్రమే అర్హులు.ధరకాస్తు చేసుకొనువారు ఓ సి,బి సి,ఈ డబ్ల్యూ యస్ రూ 200 యస్ టి,యస్ సి విద్యార్థులు రూ 150 అప్లికేషన్ రుసుము ఆన్ లైన్ ద్యారా చెల్లించి ధరకాస్తు చేయాలి మరింత సమాచారం కొరకు ప్రిన్సిపాల్ లేద మండల విద్యాశాకాదికారిని సంప్రదించాలని తెలుపారు.

### ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు మార్చి 16 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో ఆదివారం అమరజీవి పొట్టిశ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకాసు బ్రమణ్యంపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్ర రాష్ట్రానికి ఆత్మార్పణం గావించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువజాలమని ఆయన గాంధీ అనుయాయుడుగా సత్యం, అహింస ఆయుధాలుగా పోరాటం సాగించారన్నారు. పినాకిని యూత్ అసోషియేషన్ అధ్యక్షులు మురళీ మోహన్ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములును స్ఫూర్తి గా తీసుకొని ఈ తరం యువత ఈదేశ అభ్యున్నతికై కృషి సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయరికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్ అకౌంటెంట్ క్రిష్ణయ్య, రెడ్డప్ప రెడ్డి, రవిబాబు శ్రీనివాసులు రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### నేటి నుండే పదవ తరగతి పరీక్షలు... ..కట్టుదిట్టంగా పరీక్షల నిర్వహణ

తొండూరు మార్చి 16 (ప్రభాతవార్త): స్థానిక తొండూరు మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నుండి పబ్లిక్ ఎగ్జామ్స్ జరుగుచున్నవి. తొండూరు గ్రామం లోని బి ఆర్ అంబేడ్కర్ గురుకులం నందు జరుగుచున్నవి. ప్రతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని తొండూరు మండల ఎంఈఓ ఎన్. భారతి తెలియజేశారు. ఈ పరీక్షలకు సంబంధించి తొండూరు మండల వ్యాప్తంగా 244 విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయుటకు 11 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగింది. కావున విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని వారి యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరుచున్నారు.

## పదవతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



రామసముద్రంమార్చి 16 ప్రభాతవార్త మండలంలో జరిగే పదవతరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎం ఈ ఓ, 2ఆంజనేయులు తెలిపారు. ఈనెల 17 వతేది నుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మూడు కేంద్రాలలో పరీక్షలకు కావాల్సిన మెటీరియల్స్ ను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం నందు 210, మండల జడ్పీ హైస్కూల్ పరీక్ష కేంద్రం నందు 200, కె జి బి పరీక్ష కేంద్రం నందు 100 మంది మొత్తం విద్యార్థులు 510 మంది పరీక్షలు రాస్తున్నట్లు ఎం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు.ప్రతి పరీక్షకేంద్రం నుంచి 100 మీటర్లు పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై రవికుమార్ తెలిపారు.

### వైభవంగా శ్రీ చంద్ర శేఖర స్వామి వసంతోత్సవం పురవీదుల్లో స్వామివారిని ఊరేగింపు



రామసముద్రం మార్చి 16 ప్రభాతవార్త మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలసిన శ్రీ పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి మహోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. చివరి రోజైన ఆదివారం వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిపై పురవీదుల్లో ఊరేగించారు. వేదపండితులు, అర్చకులు బాల స్వామి రవి స్వామి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామి వారికి మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంగరంగ వైభవంగా ముక్కంటేశ్వరుని తిరుణాళ్ళు వసంతోత్సవం

రామసముద్రం మార్చి 16ప్రభాతవార్త మండలంలోని నరసాపురం గ్రామంలో వెలిసిఉన్న ముక్కంటే శ్వర స్వామి తిరుణాళ్ళలో వసంతోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు.గత మూడు రోజులుపాటు జరిగిన తిరణాలు ఆదివారం వసంతోత్సవంతో ముగిశాయి..ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు,సీఐ సత్యనారాయణ, ఎస్సై జి. రవికుమార్ ఆధ్వర్యంలో భారీబందోబస్తు ఏర్పాటు చేశారు.



# వీక్షకులను అలరించిన చిన్నారుల నృత్యాలు..




కడప కార్పొరేషన్ మార్చి 16 ప్రభాతవార్త: కడప శిల్పా రామంలో ఆటవిడుపులో భాగంగా సాంస్క ృతిక కళావేదిక మీద మిష్పా మూవీ వారి సహకారంతో కడప నగరా నికి చెందిన విజిల్ డాన్స్ అకాడమీ వారు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకుల మదిని ఎంతో ఆకర్షించినాయి. గోదావరి గట్టు మీద రామ చిలుకవే, ఆయుధపూజ వంటి స్టెప్ లతో ప్రేక్షులను అల్లరించినాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ మధుసూదన్ బాబు పర్యవేక్షించారు.

## రాజంపేటలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



రాజంపేట అర్బన్ మార్చి 16 ప్రభాతవార్త రాజంపేట పట్టణంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జవులీ బజార్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్, అన్నమయ్య జిల్లా వైసిపి వాణిజ్య విభాగము అధ్యక్షుడు సనిసెట్టి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు క్రిష్ణరావు , కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, అన్నపూర్ణ మురళి, అశోక్, జయసింహ, ఇంద్ర, నరసింహ, బింగి హరి, ఆర్యవైశ్య సంఘం ఉప అధ్యక్షులు సనిసెట్టి రమేష్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బి.రాజేష్ గుప్తా, కార్యదర్శి ఎస్.నరేంద్ర, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి

పీలేరు మార్చి 16 ప్రభాతవార్త:



పీలేరు పట్టణం లో ని ఎం.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు పీలేరు పట్టణానికి చెందిన శ్రీ కొమ్మేపల్లి క్రిష్ణకిషోర్ రెడ్డి కుమార్తె కుమారి కె.భవ్యశ్రీ రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యస్ కన్వెన్షన్ హాల్ నందు శ్రీ శంకర్ రెడ్డి కుమార్తె కుమారి సాయి ప్రియ మరియు శ్రీ నరసింహ రెడ్డి కుమారుడు దిలీప్ కుమార్ రెడ్డి నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలికిరి మండలం గుట్టపాలెం గ్రామం దిగువ కంభం వారి పల్లి నందు శ్రీ కె.ద్వారకనాథ రెడ్డి కుమారుడు శ్రీ కె.భాను కుమార్ రెడ్డి వివాహం జరిగిన సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## జి.ఎస్.టి ఇన్స్పెక్టర్ గా ఎంపికైన పీలేరు యువకుడు బాలు వికా స్



పీలేరు మార్చి 16 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సిజిఎల్ 2024 పరీక్షలో పీలేరు యువకుడు తన ప్రతిభ చాటి జి.ఎస్.టి ఇన్స్పె క్టర్ గా ఎంపికయ్యాడు. పీలేరు ఇందిరా నగర్ కు చెందిన జొన్నగడ్డల చలపతి రాజు, అన్నపూర్ణల కుమారుడు జొన్న గడ్డల బాలు వికాస్ సిజిఎల్ పోటీ పరీక్షలో సాధారణ కేటగిరిలో ఆల్ ఇండియా ర్యాంక్ 1173 ను సాధించి సెంట్రల్ రెవెన్యూ శాఖలో ఇన్స్పెక్టర్ ఆఫ్ జి.ఎస్.టి అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కు ఎంపికయ్యాడు. ఈ ఘన విజయంతో పీలేరు పట్టణానికి మరో ప్రతిభావంతుడిని అందించిన బాలు వికాస్, యువతకు ఆదర్శంగా నిలిచాడు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



బద్వేల్ అర్బన్ ,మార్చి16, ప్రభాతవార్త బద్వేలు టౌన్ సిద్ధవటం రోడ్డు త్యాగరాజ కాలనీ లో నూతనంగా నిర్మించిన దేవస్థానం నందు ఆదివారం సీతా రామాంజనేయ స్వామి, త్యాగరాజ స్వామి, పోలేరమ్మ తల్లి, శారదాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ లు హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, కౌన్సిలర్ రజిని, సింగ సాని రాజేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏ బి ఎం ఎస్ జేఏసీ కార్యవర్గ సమావేశం

పీలేరు మార్చి 16 ప్రభాతవార్త :



అఖిల భారత మాల సంఘాల జేఏసీ నక్కా వెంకటరమణ ఆధ్వర్యంలో ఏబీఎం ఎస్ జేఏసీ కార్య నిర్వాహక సమావేశము స్థానిక పద్మావతి నగర్ నందు ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ అంశాలపై, దళితుల హక్కుల అణిచివేత ను ఎదుర్కొనేందుకు భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళిక తదితర అంశాలపై సుధీర్ఘ చర్చలో ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమములో పీలేరు మండల కమిటీ ఏ బి ఎం ఎస్ జేఏసీ అధ్యక్షులుగా గుండ్లూరు నాగరాజ, ప్రధాన కార్యదర్శి గా శ్రీ వి. శివనందన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో చిత్తూరు, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులుగా గుర్రం నారాయణ, మదనపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి కె. నరసింహులు, సీనియర్ నాయకులు చీకటిపల్లి రామంజులు, జిల్లా నాయకులు మద్దెల రమేష్, మల్లేపల్లి రామ చంద్రయ్య, పల్లం నారాయణ, లోకర్జున, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ..పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి..



సుండుపల్లి : మండలంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పలు సమస్యలపై ఆరా తీశారు. వేసవికాలం ప్రారంభం అవుతుండడంతో మండల పరిధిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక వైకాపా నాయకులతో చర్చించారు. అలానే మండలంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం తిమ్మసముద్రం గ్రామపంచాయతీ బి.రెడ్డి వారి పల్లెలో వైఎస్ఆర్సిపి కార్యకర్త దేవపట్ల జనార్దన్ రెడ్డి మనవరాలు దాన్విక కేశఖండన కార్యక్రమంలో పాల్గొని పాపను ఆశీర్వదించారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మైనార్టీ నాయకులు రహీం భాష తోపాటు టీచర్ కృష్ణంరాజు, రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి మరియు రుక్మిణమ్మలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామస్వామి రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆరం రెడ్డి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రెహమాన్ ఖాన్, మాజీ ఎంపీటీసీ అమరేశ్వర తో పాటు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా సమస్త గంగమ్మ దేవస్థానం ఆలయానికి మైక్ అంప్లిఫైర్ వితరణ..



లక్కిరెడ్డిపల్లి : మార్చి 16 ప్రభాత వార్త మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మతల్లి ఆలయానికి లక్కిరెడ్డిపల్లి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 18 వేలు విలువగల మైక్ సెట్ ను ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులుకు అందచేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ గంగమ్మ జాతరలో మానవతా సభ్యులు , విలేకరులు భక్తుల కోసం ఏర్పాటుచేసిన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం గొప్ప విశేషమని వారిని ఆలయ మర్యాదలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవత కేంద్ర కమిటీ సభ్యులు వై ప్రసాద్ యాదవ్ , మండల అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.డి షఫీ నాయక్ , కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర , కన్వీనర్ శివయ్య , కోశాధికారి రవికుమార్ , సభ్యులు పక్కీరయ్య , ఆలయ పూజారులు చెల్లు గంగరాజు యాదవ్ , చెల్లు దినేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల రూరల్, మార్చి 16, ప్రభాతవార్త : పులివెందుల లోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కడపకు చెందిన కిశోర్ డాన్స్ అకాడమీ చిన్నారులు జానపద, శాస్త్రీయ గీతాలకు నృత్యాలు చేసి అందరినీ అలరించారు. దారి చూడు.. దుమ్ముచూడు, రాను.. రాను.., తదితర గీతాలకు పిల్లలు లయ బద్ధంగా అడుగులు వేసి ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్, ఫీల్డ్ సూపర్ వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు.

**డి మధుసూదన్ రావు, అడిషనల్ డైరెక్టర్, ఎస్ఎస్సి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్, ఉమ్మడి కడప జిల్లా.**



రాయచోటి మార్చి 16 ప్రభాత వార్త జిల్లాలో పదవ తరగతి పరీక్షలను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎస్సి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్ డి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎస్సి పరీక్షల సిట్టింగ్ అండ్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో మార్చి 17 నుండి ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షలను విద్యాశాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. 121 పరీక్షా కేంద్రాలలో మొత్తం 22,355 మంది విద్యార్థులు హాజరు అవుతారని, ఉ.9.30 నుండి మ.12.45 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మరియు ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. అధికారులు కు సమాచారం ఇచ్చేందుకు పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ వద్ద మాత్రమే సెల్ ఫోన్ ఉండాలన్నారు. 11 బృందాలను ఫ్లయింగ్ స్క్వాడ్లుగా నియమించామన్నారు. 8 పరీక్షా కేంద్రాలను సమస్య ఆత్మక కేంద్రాలుగా గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ అవాంఛనీయసంఘటనలుజరగకుండాచూసిరాతలకు ఆస్కారం లేకుండా పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ఫ్యాన్లు లైట్లు తదితర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి కంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



లక్కిరెడ్డిపల్లి; మార్చి 16 ,ప్రభాత వార్త మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ జాతర ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు గంగమ్మ జాతర ముగిసి వారం రోజులు అవుతున్న గంగమ్మ ఆలయానికి భక్తులు దండోపదండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు మొక్కుబళ్ళు తీర్చుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ గ్రేడ్ 1 కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు అనంతరం క్యూలైన్లలో భక్తులు కిక్కిరిశారు ఆలయ అర్చకులు చెల్లు దినేష్ యాదవ్ గంగరాజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వాహనం ప్రారంభం



రాయచోటి మార్చి 16 ప్రభాతవార్త రాయచోటిలోని నూతనంగా ప్రారంభించిన లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత వాహన ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ భయ్యా రెడ్డి శ్రీమతి డాక్టర్ సంగమ్మ లు ఉచిత వాహనాన్ని ప్రారంభించారు ఈ ఉచిత వాహనం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పేషెంట్స్ ను బస్టాండ్ నుండి హాస్పటల్ కు హాస్పటల్ నుండి బస్టాండుకు ఉచితముగా చేరవేయబడును ఈ అవకాశాన్ని అన్నమయ్య జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం కోరడమైనది ఈ కార్యక్రమంలో పలుచూరి శివయ్య మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



పీలేరు మార్చి 16 ప్రభాతవార్త: వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ పీలేరు సంయుక్తముగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్యల ముద్దుబిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల సందర్భముగా ఆదివారం పీలేరులో పొట్టి శ్రీరాములు వీధి (సంత వీధి) నందు గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహము నకు పూలమాల సమర్పించి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, తెలుగువారి అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని, త్యాగ మును స్మరించుకొని నివాలి అర్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ రేవూరి సుధీర్, ట్రెజరర్ కేసర్ల బాలసుబ్రమణ్యం వైస్ ప్రెసిడెంట్ పామిడి మల్లికార్జున గుప్తా , శ్రీపురం వెంకటేష్ ఆఫీసర్ సోమిశెట్టి సురేష్ బాబు సురేష్ వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ కొత్త మాసి గోవర్ధన్ ప్రసాద్ సెక్రెటరీ రాచపల్లి అనిల్ కుమార్, ట్రెజరర్ దోర్నాధుల సుమంత్ కుమార్ వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ ఆమూరిశంకర్ నాథ్, సెక్రెటరీ బండారు ఉమామహేష్ , ట్రెజరర్ గోదంశెట్టి క్రిష్ణ మూర్తి సభ్యులు రాచాపల్లి కృష్ణమూర్తి మేతుకు మురళి ఆంజనేయులు రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణలు అభివృద్ధి లక్ష్యం



కడప కార్పొరేషన్ మార్చి 16 ప్రభాతవార్త: నాయి బ్రాహ్మణ కులమును అన్ని విధాల బలోపేతం చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి అన్నారు. కడప తన సొంత కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఇబ్బందులకు గురువుతున్నారని, వారిని అన్ని విధాల ఆదుకోని అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. నాయి బ్రాహ్మణులు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాలలో రాణించి ఆర్థికంగా బలోపితం అవడానికి, సేవ చేయడానికే ఈ సంఘం తోడ్పడుతుందన్నారు. మంత్రం నాయి బ్రాహ్మణ ఉద్యోగస్తులు సంఘానికి ఉపయోగపడి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం సి గురప్ప, గంగయ్య, ఆదినారాయణ, శ్రీరామ్ నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# నేటినుంచి పదవ తరగతి పరీక్షలు

## పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ పద్మావతి



నిమ్మనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త : నేటినుంచి జరిగనున్న పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ ఎంఆర్.పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లె తెలుగు హైస్కూల్లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని నిమ్మనపల్లె తెలుగుహైస్కూల్, ఉర్దూ హైస్కూల్, బాలినాయునిపల్లె జడ్పిహైస్కూల్, రెడ్డివారిపల్లె జడ్పిహైస్కూల్, కస్తూరిబా పాఠశాల, మోడల్స్కూల్ విద్యార్థులు 328మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఉదయం 9.30గంటల నుంచి మద్యాహ్నం 12.45గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 9గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి వందమీటర్ల పరిధిలో పోలీసులు 144సెక్షన్ను అమలపరుస్తామన్నారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలను తీసుకురావడం నిషేదమన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలురాయడానికి అందరూ సహకరించాలని కోరారు.

## విశ్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్కు అమెరికా యూనివర్శిటి డాక్టరేట్

కురబలకోట, మార్చి 16 ప్రభాతవార్త : ఉమ్మడి చిత్తూరుజిల్లా అంగళ్ళుకు సమీపంలోని విశ్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.రఘునాథ్రెడ్డికి యూనివర్శిటి ఆఫ్ సెంట్రల్ ఆమెరికా నుంచి డాక్టరేట్ను పొందారు. ఈయన పెద్దమండ్యం మండలం వెలిగల్లుగ్రామం వ్యవసాయ కుటుంబం లక్ష్మిదేవమ్మ, వెంకటరమణారెడ్డిల కుమారుడు. ఎస్వి యూనివర్శిటిలో పిజి అదే విధంగా పబ్లిక్ అడ్మినిస్టేట్ను పూర్తి చేశారు. బోధనావృత్తిపై ఆసక్తి ఉండడంతో 2000లో తంబళ్ళపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆద్యాపకులుగా పనిచేశారు. 2005లో విశ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతా విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించి విద్యాభివృద్ధికి కృషిచేశారు. సేవా కార్యక్రమాల్లోనూ వివిధ సంస్థల నుంచి ప్రసంశాపత్రాలతో పాటు అవార్డులను పొందారు. ఈయన సేవలను గుర్తించి డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ టీచర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోయూనివర్శిటి ఆఫ్ సెంట్రల్ అమెరికా గౌరవ డాక్టరేట్ను పొందారు. రఘునాథ్రెడ్డిని విశ్వం విద్యాసంస్థల ఛైర్మెన్ మలిపెద్ది ప్రభాకర్రెడ్డి, ఇంజనీరింగ్కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

# ఒదివీడు లో ఘనంగా ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆ కే పాటి అమర్నాథ్ రెడ్డి**



రాయచోటి మార్చి 16 ప్రభాతవార్త రాయచోటి రాజంపేట రహదారిలోని నూజివీడు కస్పాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శామీర్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథరెడ్డి ఎంపీపీ గాలివీటీ రాజేంద్రనాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు అక్కడికి విచ్చేసిన పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు అదేవిధంగా షామీర్ మరికొందరు కార్యకర్తలు ఎమ్మెల్యే నాయకులకు దృశ్యాలతో సన్మానించారు వారు కూడా నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు వారితో పాటు నాయకులు వీరనాగిరెడ్డి వివేకా రెడ్డి సత్యనారాయణ రెడ్డి తోపాటు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు

## ఎంపీజే ఆధ్వర్యంలో ఇఫ్తార్



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రొద్దుటూరు యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు రోజా వుండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర సహాయ కార్యదర్శి సలీం, ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షులు జె. హుస్సేన్ బాష, జమాఅతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు ఎన్.ఎస్.మోహిద్దీన్, మహిళా జిల్లా అధ్యక్షురాలు రిహానా పర్వీన్, ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ కార్యదర్శి మహ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం, ట్రెజరర్ ఇస్మాయిల్, సిపిఐ సుబ్బరాయుడు, జేఏసీ కన్వీనర్ ఉషారాణి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి పిత పొట్టి శ్రీరాములు

వేంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : తెలుగుజాతి పిత పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగం అపూర్వం, నిరుపమానం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. పొట్టి శ్రీరాములు 124 వ జయంతిని వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, అసలు సిసలు గాంధేయ వాది, సంఘ సంస్కర్త,, సంఘ సేవకుడు, త్యాగ శీలి అని శ్లాఘించారు. జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను టీడీపీ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రద్దు చేయకపోవడం శోచనీయం అన్నారు. వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను వెంటనే రద్దు చేయాలని, తెలుగు మాధ్యమం లో చదివిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగాల లో 3 శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామ కృష్ణ, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, అమర్ నాథ్ రెడ్డి, నాగరాజు, వేమయ్య, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు రూరల్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా అసంపూర్తిగా మిగిలి ఉన్న పక్కా గృహాలకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం పెంచిందని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, బి సి లబ్ధిదారులకు 50 వేల రూపాయలు ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయల మేరకు అదనపు ఆర్థిక సహాయం అందనుందన్నారు. కావున ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఎస్సీ ఎస్టీ మరియు బిసి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ను గాని మండలంలోని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రామక్రిష్ణ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది ఎమ్మెల్యే షాజహాన్బాషా



మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త : పుంగనూరు మండలం క్రిష్ణాపురంకు చెందిన తెలుగుదేశం కార్యకర్త రామక్రిష్ణ శనివారం వైసిపి కార్యకర్త వెంకటరమణ చేతిలో హత్యకు గురైన రామక్రిష్ణ మృతదేహానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్బాషా, పుంగనూరు తెదేపా ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామక్రిష్ణ కుటుంబసభ్యులకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు అండగా ఉంటుందని ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్లు సీరియస్గా ఉన్నారని తెలిపారు. హత్యకు దారితీసిన వారిని, సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. మాకు న్యాయం జరిగే వరకు దహనక్రియలు చేపట్టమని భీష్మించుకొని కూర్చున మృతుని కుమారులు శివ, సురేష్లను ఒప్పించి కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మహేష్, జెసిబి వేణు, మల్లికార్జుననాయుడు, జివి.నాయుడు, ఆర్ఎస్ షంషీర్, రఘుపతినాయుడు, సురేందర్రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

### ఆర్యవైశ్యసంఘంచే ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి



మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు జయంతిని పట్టణంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్బాషా ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అమరహే అంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని ఎమ్మెల్యే కొనియాడారు. 42రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన ప్రాణాలు కోల్పోయిన ప్రాణత్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, ప్రవీణ్, పెద్దసంఖ్యలో ఆర్యవైశ్యలు పాల్గొన్నారు.

# ముదివేడు జాతరకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త : కురబలకోట మండలం ముదివేడు దండుమారెమ్మ జతరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసి వన్డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈనెల 19, 20వ తేదీల్లో జరిగే జాతరకు మదనపల్లె నుంచి ముదివేడుకు 20బస్సులు ముదివేడు నుంచి తంబళ్ళపల్లెకు రెండు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. రెండురోజుల జాతరకు ప్రత్యేక సర్వీసులు సాధారణ చార్జీలతో నడుపుతున్నామన్నారు. భక్తులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

## చేనేత కార్మిక సమావేశం విజయవంతం చెద్దాం డివిజన్ కన్వీనర్ రామసుబ్బయ్య



మదనపల్లె, మార్చి 16 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఈనెల 18న జరగే ఏపి చేనేత కార్మికసంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏపి చేనేత కార్మిక సంఘ ఏఐటియుసి డివిజన్ కన్వీనర్ రామసుబ్బయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మర్రి నాగేశ్వర్రావు హాజరవుతారన్నారు. జిల్లాలోని చేనేత కార్మిక సమస్యలపై సమావేశంలో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి కార్మికులు సమావేశాన్ని విజయవంతంచేయాలని కోరారు.

## ఘనంగా అమర జీవి జయంతి:

రైల్వే కోడూరు మార్చి 16 ప్రభాతవార్త.. రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి శివాలయం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన జన్మదినం పురస్కరించుకొని ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ యువత అమరజీవి చూపిన మార్గంలో ప్రయాణించాలని అన్నారు. రాష్ట్రం కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన దేశభక్తుడని వారు కొనియాడారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్టు నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులని స్థానిక పాలకేంద్రం వద్ద ఆదివారం అరెస్టు చేసి వారి నుండి నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శ్రీరామ నగర్ వీధికి చెందిన రావులకొల్లు నాగేంద్ర, వివేకానంద కాలనీకి చెందిన గాలి పోతుల ఆనంద్, శ్రీరామ నగర్ వీధికి చెందిన రావులకొల్లు మనోజ్, శ్రీరామ నగర్ వీధికి చెందిన బొమ్మిశెట్టి శివప్రసాద్ లు క్రికెట్ చాంపియన్ షిప్ ట్రోఫి సందర్భముగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి, లావాదేవీలు పంచుకుంటూ ఉండగా వారిని తమ సిబ్బంది సహాయముతో అరెస్టు చేసినట్టు తెలిపారు.

# మీ సేవలకు హ్యాట్సాఫ్....

## పవిత్ర రంజాన్ మాసం లో నా సహాయం ఉంటుంది.

..వేంపల్లె, మార్చి16(ప్రభాతావార్త):



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటించే ముస్లింలకు కెఎస్ఆర్ఎం విద్యా సంస్థల అధినేత కందుల చంద్రఓబుల్ రెడ్డి(నాని) సెహరి విందును వడ్డించారు. స్థానిక బిడాలమిట్ట ప్రాంతంలోని బిలాల్ మసీదులో తెల్లవారుజామున ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత కొన్నేళ్ల నుంచి ఉపవాసం పాటించే వారికి మసీదులో సెహరి విందును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అలాగే ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం మసీదు యువత సెహరి విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని, ఈ రంజాన్ మాసం ప్రతి ఒక్కరికీ శుభాలు కలిగించాలని ఆకాంక్షించారు. మసీదు యువత అబ్దుల్ రహమాన్, ఇమ్రాన్, అహ్మద్, ఫారుక్, రిజ్వాన్, చాను, ఇస్మాయిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు నీరు నింపండి:ఓబయ్య

పోరుమామిళ్ల రూరల్, మార్చి 16ప్రభాతవార్త:

కాశినాయన మండలంలోని గంగనపల్లి నుండి వరికుంట్ల చెరువు వరకు గత ప్రభుత్వంలో నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని ఏపీ దళిత వేదిక మండల కన్వీనర్ పెద్దల్లపల్లి ఓబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూచెరువులకు నీరు లేక పంటలు పండే భూముల్లో నీటిమట్టం తగ్గి బీడుగా మారిపోతున్నాయన్నారు. అదే విధంగా పొలాల్లో వేసిన బోర్లలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులకు నీరు లేక పొలాలను వదిలేసి వలసలు వెళ్తున్నారన్నారు. కావున కూటమి ప్రభుత్వ నాయకులు వెంటనే స్పందించి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని కోరారు.. చెరువులకు నీరు నింపితే వేల ఎకరాల అట్ట భూములు సాగు చేసుకుని రైతులు జీవనం సాగిస్తారన్నారు.వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ కోట పోలేరమ్మ ఉత్సవాలు

పోరుమామిళ్ల రూరల్, మార్చి 16 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల గ్రామము బలిజకోట వాస్తవ్యులు చీదిరి రమణయ్య ఆహ్వానం మేరకు ఆదివారం శ్రీ కోట పోలేరమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి సందర్భంగా విందు కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి, పోరుమామిళ్ల సర్పంచ్ శ్రీ యనమల సుధాకర్ , పోరుమామిళ్ల ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా , నాయుడు, హబీబ్, షరీఫ్, హుస్సేన్, నాయబ్,రమణయ్య, వైసిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విధానంపై అభిప్రాయాలు తెలియజేయండి

పోరుమామిళ్ల రూరల్, మార్చి 16ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేటు ప్రజల భాగస్వామ్యంతో (పి 4) చేపట్టనున్న కార్యక్రమంపై ప్రజలు అభిప్రాయాలు తెలియజేయాలని ఎంపీడీవో రమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంపన్న కుటుంబాలు వెనుకబడిన 20 శాతం పేర కుటుంబాలను దత్తత తీసుకొని మార్గదర్శకత్వం చేసి ఆర్థికంగా ఉద్యోగులపరంగా వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఒక సమన్వయకర్తగా పి4 కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు. స్వర్ణాంధ్ర,ఏపీ.జిఓవి. ఇన్ వెబ్సైటు నందు తమ అభిప్రాయాలను నమోదు చేయాలని ఆయన కోరారు. దీనితోపాటు ప్రభుత్వం ఒక క్యూఆర్ కోడ్ ను పెట్టిందని, దాన్ని స్కాన్ చేసి కూడా తమ అభిప్రాయాల్లో తెలియజేయవచ్చన్నారు.

### పక్కా గృహ లబ్ధిదారులకు అదనపు సాయం :

అసంపూర్తిగా ఉన్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు సాయం అందిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణదారులకు గతంలో రూ. ఒకటి రూ. 1.80 లక్షలను ప్రభుత్వం అందజేస్తుండగా ప్రస్తుతం అదనంగా మరికొంత సాయాన్ని అందిస్తోందని చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75 వేలు అదనపు సాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే పక్కా గృహ నిర్మాణాలను నిలుపుకున్న లబ్ధిదారులకు ఇది తీపి కబురు అన్నారు. మండలంలో దాదాపు 200కు పైగా పక్కా గృహాలు మధ్యలో ఆగి ఉన్నాయని, అదనపు సాయంతో వీటిని నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## త్రాగునీరు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

### టిడిపి ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర

వేంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : వేంపల్లి మండలంలోని ఆయా ప్రాంతాలతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. ఆదివారం పట్టణంలోని రెడ్డయ్య కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, కడప రోడ్డులో ఉన్న వివేకానంద రెడ్డి కాలనీలో తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత వైకాపా పాలనలో పాపాగ్ని నది నుంచి ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు జరిపారని, దీంతో తాగునీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో బోర్లు అన్యాక్రాంతం అయిన చోట్ల కొత్త బోర్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాస్వత పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ విషయాన్ని తమ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. అంతేకాకుండా పారిశుధ్యం, ఇతరత్రా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



## ..నేడే చింతకుంటమ్మ తిరుణాల..

సుండుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



మండలం పరిధిలో ని చిన్నగొల్లపల్లి గ్రామ పంచాయతీ పూజారివాండ్లపల్లిలోని శ్రీ శ్రీ శ్రీ చింతకుటమ్మా తిరునాళ జరుగుతుంది అని బిజెపి మండల అధ్యక్షుడు యస్. వి. రమణ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సోమవారం నిండు తిరునాళ మంగళవారం మైలు తిరునాళ జరుగుతుంది అని,సుమారు 500 ల సంవత్సరాలుగా అమ్మ వారు ఇక్కడకొలువై ఉన్నారని అన్నారు . ఈ కార్యక్రమం లో గుడి ధర్మకర్త రాజప్ప నాయుడు, పూజర్లు మరియు భక్తులు

## పేకాట స్థావరంపై పోలీస్ లు దాడి..

సుండుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పింఛా సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 42,230/ లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి

పోరుమామిళ్ల రూరల్, మార్చి 16ప్రభాతవార్త:

రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాల అర్పించిన ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్య సంఘం మండల సంఘం ఆవోపా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

### జ్యోతి క్షేత్రంలో కూల్చివేసిన మహిళల బాత్రూములు పునర్నిర్మాణం

పోరుమామిళ్ల రూరల్, మార్చి16ప్రభాతవార్త:

శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు పాలు భవనాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.. ఈ విషయంపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి వెంటనే తమ సొంత నిధులతో కూల్చివేసిన భవనాలను పునర్నిర్మాణం చేపడతానని తెలపడం జరిగింది.. ఈ నేపథ్యంలో మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో కూల్చివేత పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మహిళల బాత్రూముల పునర్నిర్మాణ పనులు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. అతి త్వరలో మిగతా భవనాలు పూర్తి చేసి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

## వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బద్వేలు అర్బన్, మార్చి16 (ప్రభాతవార్త) :




వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో వాసవిక్లబ్ అధ్యక్షులు సిద్దయ్య, సెక్రటరీ సందీప్‌కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మితో పాటపలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని వాసవిక్లబ్ అంతర్జాతీయ కార్యక్రమ్ము, అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి కొండపల్లి సుభాష్, కో ఆర్డినేటర్ కేవి.సుబ్బారావు చాటకొండు వెంకటసుబ్బయ్య, వైభవ్ ప్రసాద్, మండలాద్యక్షులు భార్గవ్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారుమాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాదచారుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రంఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పలువురికిచల్లని నీరు అందించారు.ఈ కార్యక్రమంలో పెసల సుధాకర్, తులశివరలక్ష్మి, కొండపల్లి దేవి , దేవతి లలిత, నాగలక్ష్మితో పాటు పలువరు పాల్గొన్నారు.

## అమరజీవి సేవలు చిరస్మరణీయం : 1000 మందికి మజ్జిగ పంపినీ

బద్వేలు అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం, ఆవోపా కమిటి మరియు , ఆవోపా మహిళా విభాగం వాసవి, వనితాక్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని సిద్దవటం రోడ్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేపట్టి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుమారు వెయ్యిమందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, వైస్ ప్రెసిడెంట్ దర్శి వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరి వైభవ ప్రసాద్, ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, కమిటి సెక్రటరి సి.వి.నాగేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, వాసవిక్లబ్ అధ్యక్షులుసిద్దయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి లు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఎంతగానో పోరాటం చేసిన మహనీయుడన్నారు. తెలుగు వారి గొప్పతనాన్ని చాటిచెప్పిన వారిగా నిలిచి రాష్ట్రంలో అంటరానితనం నిర్మూళన గావించేందుకు ఆయన కాళ్ళకు చెప్పులు, తలకు గొడుగు లేకుండా మండుటెండలో తిరుగుతూ ప్రచారం చేసే వారన్నారు. ఆయన ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు 1952 అక్టోబర్ 10 నుండి 56 రోజుల పాటు చెన్నైలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి డిసెంబర్ 15న అశువులు బాసి అమరులయ్యారన్నారు. తెలుగు వారందరినీ ఒక తాటిపైకి తెచ్చిన ఆయన తెలు వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. అటువంటి మహనీయుడి జయంతి వేడుకలను జరుపుకోవడం మనం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఆయన ఆశయ సాదన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సుధాకర్, చాటకొండు వెంకటసుబ్బయ్య, గొంట్ల సత్యం, సుబ్బారావు, చింతకుంట ధనమ్మ, కొప్పరపు స్వర్ణలత, సముద్రాల పుల్లయ్య, ఎల్లనూరు రమణమ్మ, చిన్ని గురుమూర్తి, సురేంద్ర, పెసల సుధాకర్, జూటూరు రవి, నాగభూషణం, పబ్బతి సత్యనారాయణ, రవి, కార్తీక్,ఎల్లనూరు రమణ, పార్థ తో పాటు ప్రజా సంఘాల నాయకులు గురుమూర్తి, పలువురు పాల్గొన్నారు.



## భక్తులను ఆకట్టుకున్న తొట్టి మెరవణి



బద్వేలు అర్బన్, మార్చి16 (ప్రభాతవార్త) : బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో బాగంగా ఆదివారం పగలు రథోత్సవం (తొట్టి మెరవణి) కార్యక్రమం నిర్వహించారు. అలాగే తెల్లవారుజామునుంచే వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేలు పట్టణ పరిసర ప్రాంతాలవారు విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా దేవాదాయ కార్యనిర్వహణాదికారి రామలింగారెడ్డి, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ చాటకొండు సత్యసంజీవ్‌కుమార్, ధర్మకర్తలు భూపాళం రాఘవేంద్ర, కర్ణమడకల బీనా, నల్లి వీరమ్మ,సంపతి వెంకటసుబ్బయ్య, అనగొంది ఓబులేసు, ఒంటె చిన్న పీరయ్య, నాగయ్యగారి సిద్దమ్మ, మజ్జారి లక్షుమ్మ, మరియు గ్రామస్థులు భక్తులకు స్వామివారికి ప్రసాదాలు అందజేశారు. అనంతరం రాత్రి హనుమంత వాహనముపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికిఅడుగడుగునా మంచినీరు వారుపోసి తమభక్తిని చాటుకున్నారు ప్రత్యేక ఉభయదాతలుగా పగలు ఉత్సవానికి ఆర్యవైశ్య సంఘం, మరియుఉ రాత్రి ఉత్సవానికి కీ.శే. కాజాసుందరేశ్వర సోమయాజులు కుమారుడు. కీశే. కాజా కుప్పయ్య, కుమారుడు వెంకటనాగసుందర్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అలాగే కళాకారులచేనిర్వహించబడిన చెక్కభజన కార్యక్రమం దేవతామూర్తుల వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం !..

### .. ..పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు..

కడప, మార్చి 16 : ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.

ఆదివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతికోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన దేశ స్వాతంత్రం కోసం గతంలో ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. జాతి గౌరవం కోసం వారి జీవితాలను ఫణంగా పెట్టిన మహనీయుల సేవలను మననం చేసుకుంటూ, ఈ తరం సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేటందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్మరణ సభలను నిర్వహించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమానికి ముందుగా.. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డీఆర్వోతో పాటు పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి



## ఎపి వక్ఫ్ బోర్డ్ సభ్యులు బేపారి జాకీర్ అహమ్మద్ కు ఘన సన్మానం

ప్రొద్దుటూరు మార్చి 16 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా నియమితులైన బేపారి జాకీర్ అహ్మద్ కు ఆదివారం ఆదివారం ప్రొద్దుటూరు బార్ కౌన్సిల్ ముస్లిం అడ్వకేట్లు తరఫున ఘనంగా సన్మానం చేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భముగా పొద్దుటూరు బార్ కౌన్సిల్ చెందిన ముస్లిం అడ్వకేట్లు ఇఫ్తార్ విందుని స్థానిక ముస్లిం కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు రాష్ట్ర సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్ గారిని సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం నందు ఈ పదవి తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. అలాగే బాధ్యతగా భావిస్తూ ముస్లిం సమాజం కోసం, వక్ఫ్ఆస్తుల పరిరక్షణ కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మసీదులు దర్గాలు, మదరసాలు మరియు ముసాఫిర్ ఖానాల కు సంబంధించి ఎటువంటి సమస్యలనైనా తన దృష్టికి తీసుకువచ్చిన యెడల తాను రాష్ట్ర వక్ఫ్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. తనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి న్యాయవాదికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా తనకు ఇంతటి పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ముస్లిం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ లకు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డి కి మరియు యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి కి తను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ముస్లిం సీనియర్ అడ్వకేట్ అయిన దాదా పీర్, జిలాని భాష, ఆబిద్ హుస్సేన్, లాలు సాహెబ్, నూరుల్లా, షకీల్, ఫిరోజ్, కరిముల్లా బేగ్, షఫీ బేగ్, రహమతుల్లా, రాగిబ్, సబదర్ భాష తదితర అడ్వకేట్లు పాల్గొన్నారు.

## లక్షయ కార్డియాక్ లో 47వ ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త: ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్షయ కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నిర్వహించిన 47 వ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 43 మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 19 మందికి ఉచితంగా ఇసిజి మరియు 7 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 32 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## పులివెందుల ప్రజల సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే జగన్

### వేంపల్లి గ్రామ పంచాయతిని సొంత ఏటీఎం లా వాడుకున్న కార్యదర్శులు

#### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి



వేంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : పులివెందుల ప్రజల సమస్యలను ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పట్టించుకోలేదని, నియోజకవర్గంలోని అనేక రకాల సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, ఇతర కార్యక్రమాలు పూర్తి చేసే ప్రయత్నం, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో శాసన సభ్యుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా విఫలం చెందారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వేంపల్లి లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరిస్తారని, కష్ట సుఖాల్లో తోడుగా, అండగా ఉంటారని దాదాపు 60 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ప్రజలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించారన్నారు. అయితే అసెంబ్లీకి వెళ్లకుండా భీష్మించుకుని కూర్చోవడం మంచి పద్ధతి కాదన్నారు. దేశంలో గడిచిన ఎన్నికల్లో 11 సీట్లు వచ్చాయని అవమాన భారంగా సమస్యలు అవసరం లేదని ప్రజలను గాలికి వదిలేయడం సమంజసమా? అని ప్రశ్నించారు. శాసనసభకు రావడం ఇష్టం లేకపోతే, సభ్యత్వ గౌరవాన్ని వదులు కుంటే ఆ స్థానంలో మరొకరు ఎన్నికై సమస్యలపై మాట్లాడుతారన్నారు. వేంపల్లె పట్టణం, చుట్టు పక్కల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అలాగే రోడ్ల దుస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా ఆగిపోయాయని వీటన్నింటినీ అసెంబ్లీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చర్చించినట్లేతే సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేసేవారన్నారు. అంతేకాకుండా స్థానిక పంచాయతీ ఈవో అవినీతికి పాల్పడినట్లు తెలిపారు. పంచాయతీ నిధులు గోల్ మాల్ చేశారన్నారు. వీటిని ప్రజలు గమనించి అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, జివి రమణ, డాక్టర్ సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి ఆటో వితరణ



బద్వేలు అర్బన్, మార్చి16 (ప్రభాతవార్త) : బద్వేలు పట్టణంలోని ఆనంద నిలయం నిరా శ్రయుల వసతిగృహానికి పట్టణానికి చెందిన ఆగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజస్ యజమాని సగళ వెంకటసుబ్బరాయుడు రూ.1,75,000/లువిలువ చేసే ఎలక్ట్రికల్ ఆటోను ఆశ్రమానికి వితరణగా అందించి తన మంచి మనసు చాటుకున్నారు. ఎంతోమందివృద్దులు ఆసుపత్రులకు గాని, ఆశ్రమానికి సంబంధించి మరే ఇతర అవసరాలకైనా తమకు ఈ ఆటో ఎంతోగానోఆదరువుగా ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు పిడతలరవికుమార్ పేర్కొన్నారు. అనంతరం ఆటోను వితరణఅందజేసిన సుబ్బరాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుకన్య ఎలక్ట్రికల్ వెహికల్ షోరూమ్ ఓనర్ కొప్పరపు శ్రీనివాసులు పలువురు పాల్గొన్నారు.